
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



తెలంగాణ దిక్సూచి

గురువారం | 12 | నవంబర్ | 2026 | పేజీలు: 08

త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

హైదరాబాద్‌లో పూర్తవ్వగానే జిల్లాల్లో
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేసారు. బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ..మిగతా 2లో



ట్రాఫిక్ కష్టాలకు చెక్!!

ఈదులగూడకు రాచబాట!
ఈదులగూడలో 100 ఫీట్ల రోడ్డు
ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి: పట్టణ ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా. ప్రమాదాల నివారణే లక్ష్యంగా రోడ్డు నిర్మాణం మిర్యాలగూడ పట్టణంలోశ్రీ ఈదులగూడ జంక్షన్ వద్ద ప్రజలకు రాకపోకల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా, ప్రధాన రహదారిపై సురక్షితంగా ప్రయాణించేలా ప్రమాదాల ..మిగతా 2లో

విద్యతోనే సమాజ ప్రగతి

ఆజాద్ ఆశయాలకు త్రివేణి నీరాజనం



ఖమ్మం/అక్షిత బ్యూరో : భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి స్వాతంత్ర్య సమరయోధుడు విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఖమ్మంలోని త్రివేణి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ విద్యావ్యవస్థ ..మిగతా 2లో

ఆకాశ దీపం... భక్తి పరిమళం

ఆది ముక్తీశ్వరుని సన్నిధిలో కార్తీక శోభ
ఆకాశ దీపంతో ఆధ్యాత్మిక వెలుగులు



మంథని/మహాదేవపూర్, అక్షిత ప్రతినిధి : పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని బుధవారం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ ఆది ముక్తీశ్వర ఆలయంలో ఆకాశ దీపం మరియు కార్తీక దీపారాధన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆకాశ దీపం, కార్తీక దీపాలను ..మిగతా 2లో

బుల్లెట్ ట్రైన్ సాధనకు వాడవాడలా వంటావార్పు

సాధించే వరకు పోరు



సూర్యాపేట, అక్షిత బ్యూరో : బుల్లెట్ ట్రైన్ జాతీయ రహదారి 65 సూర్యాపేట మీదుగా కొనసాగించాలంటూ జరిగే ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈ నెల 21 న నిర్వహించ తలపెట్టిన వంటా వార్పును విజయవంతం చేయాలని బుల్లెట్ ట్రైన్ సాధన కో కన్వీనర్ లు పెద్దిరెడ్డి రాజా, ధర్మార్జున్ లు పిలుపు నిచ్చారు. బుధవారం పట్టణంలోని ..మిగతా 2లో

త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

మొదటి పేజీ తరువాయి...

(టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో మంత్రిని కలిసి, ఇటీవల జరిగిన తమ సంఘ రాష్ట్ర కార్యవర్గ తీర్మానాలతో కూడిన వినతి పత్రాన్ని అందించింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ఇటీవల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు చేసిన సానుకూల ప్రకటనపై తమ సంఘ కార్యవర్గ సమావేశం కృతజ్ఞతలు తెలపడంతో పాటు ఈ ప్రక్రియను వేగవంతం చేసి జర్నలిస్టుల్లో నెలకొన్న ఆందోళనకు తెరదించాలని

ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసినట్లు విరాహత్ అలీ, రాంనారాయణలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే మరో ప్రధాన సమస్య అయిన ఆరోగ్య పథకాన్ని అమలు చేసి, జర్నలిస్టుల ప్రాణాలకు ప్రభుత్వం భద్రతా కల్పించాలని తమ సంఘం చేసిన తీర్మానాన్ని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

దీనిపై మంత్రి స్పందిస్తూ ముందుగా హైదరాబాద్ లో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, త్వరలోనే ఇళ్ల స్థలాలు అందిస్తామన్నారు. ఈ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే జిల్లాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు అందించేందుకు చర్యలు చేపడతామని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేసారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ.రాజేష్ లు ఉన్నారు.

ఆకాశ దీపం... భక్తి పరిమళం



మొదటి పేజీ తరువాయి...

వెలిగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా భక్తులకు ఆలయ తరపున స్వామి వారి సుగంధ ద్రవ్యాలను అందజేశారు. ఈ వేడుకలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వర రావు, ఆలయ అర్చకులు, దేవస్థానం సిబ్బందితో పాటు భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యతోనే సమాజ ప్రగతి



మొదటి పేజీ తరువాయి...

అభివృద్ధికి ఆయన చేసిన విశేష కృషి విద్యారంగంలో తీసుకొచ్చిన సంస్కరణలు అందరికీ నాణ్యమైన విద్య అందించాలనే ఆయన ఆశయాలను విద్యార్థులకు వివరించారు.

డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్య అనేది వ్యక్తి వికాసానికే కాకుండా సమాజ అభ్యున్నతికి కూడా అత్యంత శక్తివంతమైన సాధనమని అన్నారు. ప్రతి విద్యార్థి విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకోవడంతో పాటు సృజనాత్మకత శాస్త్రీయ దృక్పథం నూతన ఆలోచనా విధానాలను అలవర్చుకోవాలని సూచించారు.

ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సమాన విద్యావకాశాలు కల్పించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో విద్యనభ్యసించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఆర్ఓ కాట్రగడ్డ మురళికృష్ణ వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న ముస్తఫా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ కష్టాలకు చెక్!!

మొదటి పేజీ తరువాయి...

నివారణ లక్ష్యంగా చేపట్టిన 100 ఫీట్ల సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం మిర్యాలగూడ శాసనసభ్యులు లిబత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ.. పట్టణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు, ట్రాఫిక్ సమస్యలను తగ్గించి ప్రమాదాల నివారణకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈదులగూడ జంక్షన్ వద్ద 100 ఫీట్ల సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తయితే పట్టణం నుంచి ప్రధాన రహదారిపైకి వెళ్లే వాహనదారులకు, ప్రజలకు మరింత సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయన్నారు.



కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్పర్సన్ చిలుకూరి సుధా నవీన్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత బాలకృష్ణ, వైస్ చైర్పర్సన్ గుడిపాటి శిరీష అధికారులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సేవలపై ప్రతి ఒక్కరూ

అవగాహన కలిగి ఉండాలి

జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష

రామన్నపేటలో న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన అవగాహన కార్యక్రమం

రామన్నపేట, అక్షిత ప్రతినిధి: న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామన్నపేట గ్రామపంచాయతీ ప్రాంగణంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరూ న్యాయానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు వివరించారు. న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మోటే రమేష్, గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి. సైదిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు న్యాయ సేవల ప్రాముఖ్యత, ఉచిత న్యాయ సహాయం పొందే విధానం, న్యాయ సేవాధికార సంస్థ అందించే వివిధ సేవల గురించి వివరించారు. ప్యానల్ అడ్వకేట్ కూనూరు శ్రీనివాస్ న్యాయపరమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కందుల అండాలు, మోటె మహేష్, కొమ్ము రామస్వామి, జూడ సంతోష్, సూర్పి హరిబాబు, ఎం.డి. నూర్జహాన్అన్వర్, బండ కవితలింగస్వామి, నకిరేకంటి సుదర్శన్, నోముల యాదయ్య, అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యులు కె. శ్రీశైలం, పారా లీగల్ వాలంటీర్ కె. యాదయ్య, ఎంపీఓ (పీఆర్ అండ్ ఆర్డీ) ఎం.డి. రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు న్యాయ సేవలు, ఉచిత న్యాయ సహాయం పొందే విధానం, చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించారు.

బుల్లెట్ ట్రైన్ సాధనకు వాడవాడలా వంటావార్పు

మొదటి పేజీ తరువాయి...

ఓ హోటల్ లో జరిగిన బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ ఉద్యమ కార్యాచరణ సమావేశంలో వారు మాట్లాడారు.ఉద్యమ బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ మార్పు చేయకుండా కేంద్రం ముందుగా ప్రకటించిన విధంగా జాతీయ రహదారి 65 వెంట కొనసాగించాలని స్థానిక ఎంపీతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులను ప్రతి పక్ష నేతల ను కలిసి వినతి పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో పట్టణంలోని అన్ని వార్డులు ప్రధాన కూడళ్లలో వంటా వార్పు



నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి అన్ని వర్గాలు సహకరించాలని కోరారు. వంటావార్పు సక్సెస్ కోసం ఈ నెల 13న పట్టణంలోని కిరాణా మర్చంట్ అసోసియేషన్ భవనంలో వర్తక,వాణిజ్య వ్యాపార,విద్యా,కార్మిక భాగస్వామ్య సంఘాలతో సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సన్నాహక సమావేశానికి ఉద్యమ భాగస్వామ్య సంఘాల ప్రతి నిధులు తప్పక హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిమ్మల శ్రీనివాస్ చల్లమళ్ళ నర్సింహ,కొత్తపల్లి శివ కుమార్ బూర వెంకటేశ్వర్లు, వెలుగు వనిత,భూపతి రాములు,జీడి బిక్షం,అనంతుల మధు,బొమ్మగాని శ్రీనివాస్, నేరెళ్ల మధు సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

బాసర ట్రిపుల్ ఐటీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి!

విద్యార్థులకు నిరంతరం పరిశు భ్రమైన,సురక్షిత తాగునీరు అందించాలి

నీటి సరఫరా,ఇతర సమస్యలపై విద్యార్థులతో కలెక్టర్ భవేశ్ మిశ్రా ముఖాముఖి





నిర్మల్,అక్షిత ప్రతినిధి,నవంబర్ 11 : నిర్మల్ జిల్లా ఖబాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు నిరంతరం పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని స్పష్టం చేశారు.

బుధవారం బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ట్రిపుల్ ఐటీ)లో విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి సమావేశమయ్యారు. క్యాంపస్‌లో తాగునీటి సరఫరా, నీటి నాణ్యతతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించాలని, శుద్ధి చేసిన నీటిని మాత్రమే విద్యార్థులకు అందించాలని సూచించారు. నీరు కలుషితమవుతున్న ప్రాంతాలను గుర్తించి సమస్యకు మూలకారణాలను కనుగొనాలని, తగిన నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. తాగునీటితో పాటు విద్యార్థుల రోజువారీ అవసరాలకు సరిపడా నీటిని నిరంతరం సరఫరా చేయాలని ఆదేశించారు.

విద్యార్థులు తమ సమస్యలను అధికారుల దృష్టికి వెంటనే తీసుకురావాలని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

ఈ సమావేశంలో ఖైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ట్రిపుల్ ఐటీ ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్డీ మురళి దర్శన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు...

మతసామరస్యం, విద్యాభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



కాజీపేట్, అక్షిత ప్రతినిధి : భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.

జాతీయ విద్యా దినోత్సవం, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ విశేష కృషి చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కూడా ఆయన అందించిన సేవలు, దేశ ఐక్యత కోసం చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత



చౌటుప్పల్ /అక్షిత న్యూస్: ఈనెల 14వ తారీకు శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీ పార్క్ లో జరిగే సదర్ ఉత్సవాలకు ఆహ్వానిస్తూ పలువురు నాయకులు బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ పాకా చిరంజీవి యాదవ్, చౌటుప్పల్ మండల గొల్ల కురుమ యాదవ సంఘం నాయకులు సింగిల్ విండో చైర్మన్ మస్తాన్ బాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కిలి ఐలయ్య యాదవ్, రాష్ట్ర జేవీసీ నాయకులు చిలుకల శ్రీనివాస్ యాదవ్,చౌటుప్పల్ యాదవ సంఘం అధ్యక్షులు ఆవుల యేసు యాదవ్, యాదవ సంఘం నాయకులు నల్ల గణేష్ యాదవ్,మాకోలు శ్రీనివాస్ యాదవ్, వంటల రవి యాదవ్, ఈడుదుల కేశవ్ యాదవ్, తదితర యాదవ నాయకులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ నిధిని పెంచి ప్రోత్సాహకాన్ని ఎక్కువ మొత్తంలో అందించాలి

బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కూరెళ్ల గోవర్ధన్ రెడ్డి



కొండపాక అక్షిత ప్రతినిధి : కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కమల్ పాష, గోరి మియా,షేక్ రుబీనా గతం లో ప్రైవేట్ ఆసుపత్రులలో అనారోగ్య రీత్యా చికిత్స చేసుకోని వాటి బిల్లులను కూరెళ్ల గోవర్ధన్ రెడ్డి కి అందచేయగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి గారి కార్యాలయం ద్వారా సీఎంఆర్ఎఫ్ కి దరఖాస్తు చేసి మంజూరైన చెక్కులను మంగళవారం కూరెళ్ళ గోవర్ధన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందచేశారు. వివరాలు... కమల్ పాష కి 36,000/- రూపాయలు గోరి మియా కి 33,000/- రూపాయలు షేక్ రుబీనా 16,500/- ల చొప్పున మంజూరు చేయించినందుకు ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

అదే విధంగా మరింత ప్రభుత్వం నిధులను పెంచి చెక్కుల మంజూరులో ఎక్కువ మొత్తం కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ , సీనియర్ నాయకులు పాండు గౌడ్ , భూపాల్ రెడ్డి, కనకయ్య శ్రీనివాస్ ,రాజయ్య, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

ఐదో వార్డ్ లో సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన శ్రీదేవి కరుణాసాగర్



అక్షిత న్యూస్,: హాలియా, 11 నవంబర్ 2026: నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని హాలియా మున్సిపాలిటీ ఐదవ వార్డు సాయి ప్రతాప్ నగర్ లో వార్డు కౌన్సిలర్ చిట్టిప్రోలు శ్రీదేవి కన్నా సాగర్ ఆధ్వర్యంలో సిసి రోడ్ల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు

సిసి రోడ్ల నిర్మాణాన్ని కోటిరెడ్డి ఇంటి వద్ద నుండి వరంగల్ మీసేవ కేంద్రం వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుంది ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీదేవి మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని వారు తెలిపారు వార్డులలో గుంతలు లేని రోడ్లను ఏర్పాటు చేయడమే కాకుండా అవసరమైన ప్రాంతాల్లో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టి ప్రజలు ఇబ్బంది పడకుండా వారి సమస్యలను పరిష్కరించేందుకు భూ కృషి చేస్తామని పేర్కొన్నారు వార్డు అభివృద్ధి మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పన వారి లక్ష్యం అని అన్నారు

ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సలహాదారులు చిట్టిప్రోలు కరుణాసాగర్ ,కోఆప్షన్ నెంబర్ రసీదు కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి, ఇన్చార్జి చారి, కొత్త ప్రసాద్ మరియు ప్రజలు పాల్గొన్నారు

నర్సాపూర్ లో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్

90 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, 2 కార్ల తనిఖీలు

85 ఈ-చలాన్ కేసుల్లో రూ.16,570/- జరిమానా చెల్లింపు



అదిలాబాద్/ఇచ్చోడ అక్షిత న్యూస్: ఇచ్చోడ మండ లంలోని నర్సాపూర్ గ్రామంలో బుదవారం స్తానిక పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ చర్చ్) నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి విస్తృతంగా తనిఖీలు చేప ట్టారు. తనిఖీల్లో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని 90 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, 2 కార్లను తనిఖీలు చేసారు. ఈ- చలాన్లను పరిశీలించారు. 85 కేసులకు సంబంధించి రూ. 16 వేల 570 జరిమానాలను పెండింగ్ లో ఉన్నవాటిని వాహనదారులు వెంటనే చెల్లించారు. ఈ సందర్భంగా స్తానిక ఎస్ హెచ్ వో ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, గంజాయి, మాదకద్రవ్యా లు, గుడుంబా, అసాంఘిక కార్యకలా పాలకు దూరంగా ఉండాలన్నారు. వాహనాలకు సంబంధించిన పత్రా లు, నంబర్ ప్లేట్లు సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడ వద్దని సూచించారు. గ్రామంలో ఎలాంటి అనుమానాస్పద, చట్టవిరుద్ధ కార్యకలాపా లు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందిం చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఎస్ఐ విష్ణు ప్రకాష్, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన ఉద్యమకారులు



చౌటుప్పల్ /అక్షిత న్యూస్: తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలాలు,పింఛన్లు,హెల్త్ కార్డు విషయంలో ప్రభుత్వం తక్షణమే అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ చౌటుప్పల్ ప్రాంతానికి సంబంధించిన ఉద్యమకారులు బుధవారం మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ కట్టెల లింగస్వామి,ఉప్పు కృష్ణ,పకీరు శ్రీనివాస్ రెడ్డి,పెద్దగోని రమేష్ గౌడ్,మహమ్మద్ ఇబ్రహీం,రిక్కల ప్రవీణ్ రెడ్డి,జాల మల్లేష్,ఎస్కేమున్న,గరిశ మహేష్,అంజనా చారి,సంగిశెట్టి జనార్ధన్ లు పాల్గొన్నారు.

కల్వకుర్తి మున్సిపాలిటీ...

సంపూర్తిగా ఉన్న 3 ఇండ్లకు సిమెంట్ అందించిన - ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి మున్సిపాలిటీ 16వ వార్డు శివాలయం కాలనీ చెందిన శ్వేత కి 9వ వార్డు రాధాకృష్ణ కాలానికి చెందిన ఇద్దరు శేఖర్ మరియు మహేష్ కు.తమ ఇంటి నిర్మాణం సిమెంట్ లేక ఇబ్బంది పడుతున్నామని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ అన్న దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి 3 కుటుంబాల ఇంటికి సిమెంట్ ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ స్పెషల్ నాలెడ్జ్ పర్సన్ కుడుముల మనోహర్ రెడ్డి,ఆర్యవైశ్య సంఘం నాయకులు దాచేపల్లి శ్రీనివాసులు,బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు దారమోని గణేష్,ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గంధం ప్రసాద్,శ్రీనివాసులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాకాల భీమయ్య,కంఠం రవి,తుర్కలపల్లి కంటెస్టెడ్ సర్పంచ్ శేఖర్ గౌడ్,మైనార్టీ సీనియర్ నాయకులు ఖాజా,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే బియ్యం విక్రయించాలి

బియ్యం అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు

అదనపు కలెక్టర్ మధుమోహన్



గద్వాల / అక్షిత ప్రతినిధి: ప్రజలకు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే బియ్యంను విక్రయించాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ అన్నారు.

బుధవారం ఐడిఓసిలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో బియ్యం వ్యాపారులు,రైస్ మిల్లర్లతో సమావేశమై మాట్లాడారు.బియ్యం అక్రమ నిల్వలు,బ్లాక్ మార్కెటింగ్,కృత్రిమ కొరత సృష్టించి దురుద్దేశంతో ధరలు పెంచే కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచనున్నట్లు తెలిపారు. బీపీటీ, కేఎన్ఎం రకం బియ్యాన్ని కేజీ రూ.66, ఆర్ఎన్ఆర్, తెలంగాణ సోనా రకం రూ.74, హెచ్ఎంటి, జెఎస్ఆర్ రకం రూ.79 కు మాత్రమే విక్రయించాలన్నారు రైస్‌మిల్లులు, గోదాములు, హోల్‌సేల్, రిటైల్ విక్రయ కేంద్రాల్లో పౌరసరఫరాలు, రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో తనిఖీలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అధిక లాభాల కోసం వ్యాపారులు కుమ్మక్కై బియ్యం సరఫరాను నిలిపివేయడం, ప్రభుత్వ బియ్యాన్ని అక్రమంగా దారి మళ్లించడం, తప్పుడు బిల్లులు లేదా రికార్డులతో అక్రమ వ్యాపారం నిర్వహించడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చట్టం నిర్దేశించిన పరిస్థితులు, తగిన ఆధారాలు ఉన్న కేసుల్లో పీడీ చట్టం కింద నిర్బంధ చర్యల కోసం సంబంధిత సమర్థ అధికారికి ప్రతిపాదనలు సమర్పిస్తామని స్పష్టం చేశారు.

బియ్యం వ్యాపారులు కొనుగోలు, అమ్మకాలు, నిల్వలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, వర్తించే ప్రభుత్వ ఉత్తర్వులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

ప్రజలు బియ్యం కొరతపై తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, అవసరానికి మించి కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని అదనపు కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ మేనేజర్ విమల, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో డ్రగ్స్ నిర్మూలనకు యువత పాత్ర కీలకం

వరంగల్ సీపీ ఎన్. శ్వేత



వరంగల్, అక్షిత బ్యూరో: వరంగల్‌లోని కాకతీయ వైద్య కళాశాల వార్షికోత్సవాలు 'ఉత్కర్ష్-2026'లో భాగంగా నవంబర్ 11 నుంచి 17 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా, నశా ముక్త్ భారత్ అభియాన్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బుధవారం కళాశాల విద్యార్థులు హెల్త్ రన్, హెల్త్ వాక్ నిర్వహించారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ విద్యాసంస్థగా గుర్తింపు పొందిన కాకతీయ వైద్య కళాశాల విద్యార్థుల ద్వారా డ్రగ్స్ వ్యతిరేక సందేశం సమాజంలోని అన్ని వర్గాలకు, ముఖ్యంగా యువతకు చేరడం అభినందనీయమన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల నిర్మూలన అనేది ఒక్క పోలీసు శాఖ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వచ్చి ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, వరంగల్ ఇన్‌చార్జి ఏసీపీ నరసింహారావు, హనుమకొండ, మట్టెవాడ ఇన్‌స్పెక్టర్లు మచ్చ శివకుమార్, కర్ణాకర్, డ్రగ్ కంట్రోల్ టీమ్ ఇన్‌స్పెక్టర్ సాయిరమణ, కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.మోహన్ దాస్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ప్రవీణ్, హెల్త్ రన్ కోఆర్డినేటర్లు షణ్ముఖ్, వసంత్, కాకతీయ వైద్య కళాశాల, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

14 వ వార్డు కాటమయ్య కాలనీలో పారిశుద్ధ్య పనులు

పర్యవేక్షించిన చైర్‌పర్సన్

మోగదాల పావని రమేష్ గౌడ్, కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్



చౌటుప్పల్/ అక్షిత న్యూస్: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావిస్తూ సహకరించాలని మున్సిపల్ చైర్పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం చౌటుప్పల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, కమిషనర్ ఎన్ వెంకటేశ్వర నాయక్ ల ఆదేశాల మేరకు పట్టణంలోని 14 వ వార్డు కాటమయ్య కాలనీలో 'ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని' వార్డు కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రతి వీధిలో రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడం, డ్రైనేజీ మోరీలలో పేరుకుపోయిన చెత్తను తీసివేసి శుభ్రం చేయడం, ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మలను నరికివేసే పనులను ముమ్మరంగా చేపట్టారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్, 14 వ వార్డు కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ లు స్వయంగా పాల్గొని పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. వార్డులో ప్రధానంగా ఉన్న డ్రైనేజీ సమస్యలపై కౌన్సిలర్‌తో చర్చించడంతో పాటు స్థానిక ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎక్కడైతే సమస్య తీవ్రంగా ఉందో అక్కడ జేసీబీలు, డోజర్లను ఉపయోగించి వెంటనే పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను చైర్‌పర్సన్ ఆదేశించారు. అనంతరం చైర్‌పర్సన్ పావని రమేష్, కౌన్సిలర్ జ్యోతి రమేష్ లు మాట్లాడుతూ "మన వార్డును -మనమే శుభ్రంగా ఉంచుకుందాం" అని పిలుపునిస్తూ, చెత్తను చెత్త ఆటోలకు మాత్రమే వేయాలని సూచిస్తూ పరిసరాల పరిశుభ్రతపై స్థానికులకు చైతన్యం కల్పించారు.

ఈ పారిశుధ్య కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, వార్డు అధికారి కిరణ్, జవాన్లు నరసింహ, అంజయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ సునీల్, బిల్ కలెక్టర్ వెంకటేష్, స్వచ్ఛ ఆటో డ్రైవర్ యాదయ్య, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

భారతీయ కళల వారసత్వాన్ని కొనసాగిద్దాం

పిల్లల సృజనాత్మకతను వెలికి తీసేలా ప్రోత్సహించాలి

సెల్ ఫోన్ బానిసత్వానికి దూరంగా ఉండాలి

జిల్లా అడిషనల్ సిపి రామానుజం

హోరెత్తిన రాష్ట్రస్థాయి బాలోత్సవ్ సంబురాలు

పలు జిల్లాల నుంచి హాజరైన బాల కళాకారులు



ఖమ్మం/అక్షిత బ్యూరో : మనదేశ కళల వారసత్వాన్ని ప్రతి తరం వారు కొనసాగించాలని రాష్ట్రస్థాయి బాలోత్సవ్ సంబురాల ప్రారంభ సభలో జిల్లా అడిషనల్ పోలీస్ కమిషనర్ రామానుజం తెలియజేశారు. స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో బుధవారం వారధి ఫౌండేషన్ ఖమ్మం డాన్సర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఖమ్మం బాలోత్సవ్ వేడుకల ప్రారంభోత్సవానికి అడిషనల్ సిపి రామానుజం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మన దేశానికి చెందిన కళారూపాలు ప్రపంచవ్యాప్తంగా అందరినీ ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. మన సాంప్రదాయ జానపద కళారూపాలకు రోజురోజుకూ సినిమాల్లోనూ అత్యధిక ప్రాధాన్యత పెరుగుతోందని తెలిపారు.

పిల్లల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేలా తల్లిదండ్రులు నిత్యం ప్రోత్సహించాలని కోరారు. పిల్లలు సెల్ఫోన్ బానిసత్వానికి గురికాకుండా సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని సృజనాత్మకతను పెంపొందించే కళలను నేర్చుకోవడం ద్వారా మానసికంగా శారీరకంగా దృఢంగా రూపొందుతారని సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఖమ్మం డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాయల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఖమ్మం బాలోత్సవ్ సంబురాల సభలో వారధి ఫౌండేషన్ చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ బాలోత్సవంలో పాల్గొనడమే పిల్లలకు గొప్ప విజయం అని తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ సంబురాలలో పాల్గొనేలా ప్రోత్సహించడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కూరపాటి ప్రదీప్ డాక్టర్ జంగాల సునీల్ కుమార్ గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా డాక్టర్ కాటమనేని రాజకుమార్ నృత్యదర్శకులు ఆర్ ఎస్ ప్రసాద్ న్యాయ నిర్ణేతలు లింగం శ్రీనివాసరావు, జైపాల్ ఖమ్మం డాన్సర్స్ అసోసియేషన్ బాధ్యులు చిక్కుళ్ల వెంకటేష్ పగిల్లపల్లి రాజు ఆర్ ఎన్ ప్రసాద్ రాజేష్ భవాని శంకర్ ముకేశ్ నాని,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

హోరెత్తిన రాష్ట్రస్థాయి బాలోత్సవ్ నృత్యాలు

వారధి ఫౌండేషన్ ఖమ్మం డాన్సర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఖమ్మం బాలోత్సవ్ లో విద్యార్థులు ప్రదర్శించిన



నృత్యాలు హోరెత్తాయి. బుధవారం ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం హైదరాబాద్ రంగారెడ్డి వరంగల్ నల్గొండ పలు జిల్లాల నుంచి బాలలు 300 మందికి పైగా పోటీలలో పాల్గొన్నారు. తొలి రోజు సాంప్రదాయ విభాగాలలో జూనియర్ సీనియర్ విభాగాలలో బాల బాలికలు తమ సృజనాత్మకతకు దర్పణం పట్టారు. నెమళ్ళు నాట్యం ఆడినట్లుగా సాంప్రదాయ వస్త్రధారణలో సంగీతానికి అనుగుణంగా స్టెప్పు లేస్తూ బాలల ప్రదర్శించిన నృత్యాలు సబికులను ఉర్రూతలుగించాయి. అతిపెద్ద డిజిటల్ స్క్రీన్ పై డిజిటల్ లైట్ల వెలుగులతో బాల బాలికలు ప్రదర్శించిన నృత్యాలను తల్లిదండ్రులు తిలకించి మురిసిపోయారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలన్ని సబికులని కనువిందు చేశాయి.

సోలో క్లాసికల్ ఫోక్ డాన్స్ విభాగాలకు 200 ఎంట్రీస్ గ్రూప్ క్లాసికల్ ఫోక్ డాన్స్ కు గాను 40ఎంట్రీస్ ఫ్యాన్సీ డ్రెస్ విభాగానికి 50ఎంట్రీల ద్వారా బాల బాలికలు తమ సృజనతో కనువిందు చేస్తున్నారు. ఖమ్మం బాలోత్సవ్ పోటీలు గురువారం సాయంత్రం వరకు జరుగుతాయని అనంతరం విజేతలకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో అతిథులు బహుమతి ప్రధానం చేస్తారని వారధి ఫౌండేషన్ చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య, ఖమ్మం డాన్సర్స్ అసోసియేషన్ నిర్వాకులు తెలియజేశారు. ఖమ్మంలో తొలిసారిగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఖమ్మం బాలోత్సవ్ కు బాల బాలికల నుంచి అనూహ్య స్పందన రావడంతో నిర్వాహకుల్లో ఆనందోత్సవాలు వెల్లువిరుస్తున్నాయి.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం స్ఫూర్తిదాయకం

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



ఖమ్మం /అక్షిత బ్యూరో : ఖమ్మం స్వాతంత్ర్య సమరయోధుడు భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం స్ఫూర్తిదాయకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవం మైనారిటీ సంక్షేమ దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. ఆజాద్ విద్యా రంగానికి చేసిన సేవలు ఆయన ఆలోచనలు పోరాట పటిమ ప్రతీ ఒక్కరికీ ఆదర్శనీయమని కొనియాడారు.

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆజాద్ స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యా వ్యవస్థకు బలమైన పునాదులు వేశారన్నారు. ఐఐటీ ఐఐఎస్సీ యూజీసీ సాహిత్య అకాడమీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల ఏర్పాటులో అబుల్ కలాం ఆజాద్ పాత్ర మరవరానిదని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆజాద్ అన్నారని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ రామ్మూర్తి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్ జిల్లా పశు సంవర్ధక అధికారి డా పురందర్ జిల్లా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొని అబుల్ కలాం ఆజాద్‌కి నివాళులర్పించారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, అక్షిత బ్యూరో: భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం మైనారిటీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం అజాద్ గారు 1888 నవంబర్ 11న,మక్కాలో జన్మించారని, వారు దేశానికి అందించిన సేవలను చిరస్మరణీయం మన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, స్వాతంత్ర్యం అనంతరం దేశంలో విద్యావ్యవస్థ పటిష్టతకు పునాదులు వేసిన గొప్ప దార్శనికుడని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి , ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి శ్రీధర్ సుమన్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు , కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలల ఆర్టీఎఫ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

ఎంపీ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డికి వినతి..

సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: డిగ్రీ కళాశాలలకు సంబంధించిన ఆర్టీఎఫ్ (రీయింబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీజు), స్కాలర్‌షిప్‌ల గత మూడేళ్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ టీపీజేఎం రాష్ట్ర అధ్యక్షుడు, చైర్మన్ గౌరీ సతీష్, చేవెళ్ల ఇన్‌చార్జి భీమ్ భరత్, తెలంగాణ గ్రాడ్యుయేట్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కరుణాకర్ ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా డిగ్రీ కళాశాలలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను, ముఖ్యంగా గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఆర్టీఎఫ్, స్కాలర్‌షిప్ బకాయిల వల్ల కళాశాలల నిర్వహణపై పడుతున్న భారాన్ని ఆయనకు వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పెండింగ్ బకాయిలను త్వరితగతిన విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తిపై వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, డిగ్రీ కళాశాలల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు..

సీఎం సహాయనిధి పేదలకు వరం

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

16 మంది లబ్ధిదారులకు రూ.7.53 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కాజీపేట్, అక్షిత ప్రతినిధి : పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ఆపన్నహస్తంగా నిలుస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని నిరుపేదలకు ఈ పథకం ఎంతో భరోసానిస్తోందని పేర్కొన్నారు. బుధవారం హనుమకొండలోని కనకదుర్గ కాలనీలో ఉన్న ఎంపీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన 16 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.7,53,000 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఎంపీ డాక్టర్ కడియం కావ్య పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటోందన్నారు. అర్హులైన బాధితులు సీఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తు చేసుకుంటే, నిబంధనల ప్రకారం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి, వారి ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని అన్నారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఈ సందర్భంగా కోరారు.

రైతు మహాసభలను జయప్రదం చేయండి



చౌటుప్పల్ /అక్షిత న్యూస్ : ఈనెల 15వ తేదీన అఖిలభారత 36వ రైతు మహాసభలు నల్లగొండలో నిర్వహించడం జరుగుతోందని ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని జిఎంపిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ పిలుపునిచ్చారు. మల్కాపురం లోని ఆందోల్ మాత ట్రాక్టర్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం వల్ల దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టే విధంగా ఉందని, దీనికి వ్యతిరేకంగా వ్యవసాయ రంగం, రక్షణ కోసం రైతు సంఘం నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు అయ్యేవరకు జరిగిన సమరశీల పోరాటాలలో రైతు సంఘం కీలకపాత్ర పోషించిందని అన్నారు. ఈ పోరాటాల స్ఫూర్తితోనే నల్లగొండలో జాతీయ రైతు మహాసభలు నిర్వహించడం జరుగుతుందని,ఈ సందర్భంగా ఈనెల 15వ తారీఖున జరిగే బహిరంగ సభకు లక్షలాదిగా రైతులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి పాషా, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు గోశిక కరుణాకర్, జొన్న కంటి దేవయ్య, జొన్న కంటి దాసు, ఆనం గల మహేష్, మన్నెం మహేంద్ర రెడ్డి, బోయిని మహేష్, ఎండి జావిద్, ఆనంగల మహేష్, మంత్రి యాదయ్య, బుర్రి స్వామి, సుంకరి రమేష్, బోయిన లింగస్వామి, దోనూరు శ్రీనివాస్ రెడ్డి, అనంగళ్ళ సంజీవ పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణ పారదర్శకంగా చేపట్టాలి

డిసెంబర్ 30న తుది ఓటరు జాబితా ప్రచురణ

ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: ఓటరు జాబితా ప్రత్యేక ఓటర్ల రివిజన్ సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా డిసెంబర్ 30వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు.

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందని, ఇందులో భాగంగా బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్ బి. చెన్నయ్యతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు, ఓటరు జాబితా సవరణ, పేర్ల నమోదు, తొలగింపు, మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా



వివరించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములై, అవసరమైన సూచనలు, అభ్యంతరాలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ....., ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, మార్పులు, చేర్పులకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా అభ్యంతరాలు, క్లెయిమ్‌లు సమర్పించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సమయంలో అందిన ప్రతి అభ్యంతరాన్ని, క్లెయిమ్‌ను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

అలాగే అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణతో పాటు వాటి పరిశీలన, పరిష్కార ప్రక్రియ పూర్తయిన అనంతరం తదుపరి దశలో కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే వారి నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే దిశగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా తయారీలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి, నిబంధనల అమలు అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, డిసెంబర్ 30న తుది ఓటరు జాబితా ప్రచురణకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేందుకు అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎండి హుస్సేన్ , బాలకృష్ణ, ఎండి హబీబ్, పర్వతాలు, రాజేందర్, వెంకటయ్య, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవి కుమార్, ఎన్నికల డిటీ కల్పన సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

మైనారిటీ సంక్షేమ అభివృద్ధికి రూ.2 కోట్ల అదనపు నిధులు మంజూరు చేయాలి

మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌కు వినతిపత్రం అందజేసిన షాద్‌నగర్ నాయకులు





షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలో మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల కోసం అదనంగా రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను నాయకులు కోరారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచన మేరకు నాయకులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని మైనారిటీ సంక్షేమ శాఖకు సంబంధించిన పలు సమస్యలు, పెండింగ్ అభివృద్ధి పనులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే ఉన్న నాలుగు ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానాల మరమ్మతులు, పునరుద్ధరణ పనులతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అదనపు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేసేందుకు రూ.2 కోట్ల నిధులు మంజూరు చేస్తే పనులను పూర్తిస్థాయిలో చేపట్టి ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించగలమని మంత్రికి వివరించారు. అదేవిధంగా ఉర్దూ పాఠశాలల అభివృద్ధితో పాటు మైనారిటీల సంక్షేమానికి సంబంధించిన ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కూడా నిధులు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన రూ.2 కోట్ల నిధులను త్వరితగతిన మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం మాట్లాడుతూ మైనారిటీల అభివృద్ధికి మైనారిటీ కార్పొరేషన్ ద్వారా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. మైనారిటీ వర్గాలకు విద్య, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం, మైనారిటీ కార్పొరేషన్ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా ఖత్వాల్‌ను కూడా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధి, మైనారిటీల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం, ఫయూమ్, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖదీర్, మహమ్మద్ ఇషాక్ తదితరులు పాల్గొన్నారు..

కరీంనగర్‌లో ఫుడ్ పాయిజన్ కలకలం

అరేబియన్ మండి తిన్న 20 మందికి అస్వస్థత?

మరోసారి ప్రశ్నార్థకంగా ఆహార భద్రత.. అధికారుల నిఘా ఎక్కడ?

రెస్టారెంట్లలో అపరిశుభ్రతపై తనిఖీలు కరువేనా..

ప్రజారోగ్యంతో చెలగాటమా?



కరీంనగర్ అక్షిత బ్యూరో: కరీంనగర్ నగరంలో మరోసారి ఆహార భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారాన్ని అందించాల్సిన రెస్టారెంట్లలో నిర్లక్ష్యం చోటుచేసుకుంటుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక కోర్టు చౌరస్తా సమీపంలోని అరేబియన్ మండి రెస్టారెంట్‌లో ఆహారం తీసుకున్న సుమారు 20 మంది అస్వస్థతకు గురైనట్లు సమాచారం వెలుగులోకి రావడం నగరంలో కలకలం రేపుతోంది.ఇది కేవలం ఒక్క సంఘటన కాదు. కరీంనగర్‌లో ఇటీవల కాలంలో ఆహార భద్రతకు సంబంధించిన వైఫల్యాలు పునరావృతమవుతున్నాయి. రెస్టారెంట్లలో అపరిశుభ్రత, నాణ్యత లేని నూనెల వినియోగం, నిషేధిత పదార్థాల వాడకం వంటి అంశాలు మళ్లీ మళ్లీ తెరపైకి వస్తున్నాయి. కేఎఫ్ సంఘటన జరగకముందే ఇలాంటి మరో సంఘటన జరగడం ఆహార భద్రత అధికారుల నిఘా ఎంతగా విఫలమైందో స్పష్టం చేస్తోంది. ప్రజల ఆరోగ్యం తో పరిహాసం చేసే విధంగా కొన్ని హోటళ్లు నడుస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఫుడ్ సేఫ్టీ అధికారులు సకాలంలో తనిఖీలు నిర్వహించి, హైజీన్ ప్రమాణాలను కఠినంగా అమలు చేయకపోతే ఇలాంటి సంఘటనలు మళ్లీ మళ్లీ జరుగుతాయి. రెస్టారెంట్లలో వంటశాలల పరిశుభ్రత, నూనె నాణ్యత, ముడిపదార్థాల నిల్వ, సిబ్బంది ఆరోగ్య పరిశీలన వంటి అంశాలపై నిరంతర నిఘా అవసరం. ప్రజలు తినే ఆహారంలో జీవహాని కలిగించే పదార్థాలు చేరకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే. ఒక్కసారి ఆసుపత్రి పాలైన తర్వాత చర్యలు తీసుకోవడం కాకుండా, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.గత శుక్రవారం కొంతమంది కస్టమర్లు సదరు రెస్టారెంట్‌లో మండి ఆహారం తీసుకున్న అనంతరం ఇళ్లకు వెళ్లిన కొద్దిసేపటికే వాంతులు, విరేచనాలతో ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు బాధితులు చెబుతున్నారు. ఆరోగ్య పరిస్థితి మెరుగుపడకపోవడంతో పలువురు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో నగర ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

"ఆహార భద్రతపై మళ్లీ అనుమానాలు"

నగరంలో హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఆహార నాణ్యత, వంటగది పరిశుభ్రత, పదార్థాల నిల్వ విధానాలపై పర్యవేక్షణ అత్యంత కీలకంగా మారింది. అయితే ఇలాంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నప్పటికీ సంబంధిత అధికారుల నిఘా ఎంతవరకు సమర్థవంతంగా కొనసాగుతుందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఆహార పదార్థాలను సరైన ఉష్ణోగ్రతల్లో నిల్వ చేయడం, వంటకు ఉపయోగించే ముడి పదార్థాల నాణ్యతను నిర్ధారించడం, వంటగదిలో పరిశుభ్రత పాటించడం, సిబ్బంది ఆరోగ్య ప్రమాణాలను పర్యవేక్షించడం వంటి అంశాల్లో నిర్లక్ష్యం జరిగితే ప్రజారోగ్యానికి ముప్పు తప్పదు. ముఖ్యంగా మాంసాహార వంటకాల విషయంలో నిల్వ, తయారీ, సరైన ఉష్ణప్రాసెసింగ్ అత్యంత కీలకం.

"అధికారుల తనిఖీలు ఎక్కడ?

ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచూ హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహిస్తున్నామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆ తనిఖీల ప్రభావం ఎంతవరకు కనిపిస్తోందన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కేవలం తనిఖీల పేరుతో నమూనాలు సేకరించడం కాకుండా, ఆహార తయారీ కేంద్రాల పరిశుభ్రత, నిల్వ గదులు, వంట సామగ్రి, నీటి నాణ్యత, గడువు ముగిసిన పదార్థాల వినియోగంపై నిరంతర పర్యవేక్షణ అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

"ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం ఎంతకాలం?

ఆహారం తిని ఆసుపత్రుల పాలవుతున్న ఘటనలు వినియోగదారుల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి. బయట ఆహారం తీసుకోవాలంటేనే ప్రజలు ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. వ్యాపార లాభాల కోసం నాణ్యత, పరిశుభ్రతను విస్మరిస్తే దాని మూల్యం ప్రజలు తమ ఆరోగ్యంతో చెల్లించుకోవాల్సి వస్తుంది.ఈ నేపథ్యంలో సదరు రెస్టారెంట్‌లో ఆహార నాణ్యతపై సమగ్ర విచారణ చేపట్టాలని, బాధితుల వివరాలు సేకరించి వైద్యపరమైన కారణాలను నిర్ధారించాలని, అవసరమైతే ఆహార నమూనాలను పరీక్షించాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

"ఇప్పటికైనా అధికారులకు కనువిప్పు కలుగుతుందా?

ఒక ఘటన జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ఆహార భద్రత అధికారులపై ఉంది. నగరంలోని అన్ని రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, పరిశుభ్రత ప్రమాణాలను ఉల్లంఘించే సంస్థలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.ప్రజలకు సురక్షితమైన ఆహారం అందించడం వ్యాపారుల బాధ్యత మాత్రమే కాదు.. దాన్ని నిర్ధారించడం అధికారుల విధి కూడా. ఆహార భద్రతలో నిర్లక్ష్యం జరిగితే అది కేవలం ఒక కస్టమర్ సమస్య కాదు.. ప్రజారోగ్యానికి సంబంధించిన తీవ్రమైన అంశం. కరీంనగర్‌లో తాజాగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనపై అధికారులు ఇప్పటికైనా స్పందించి, వాస్తవాలను వెలికితీసి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపడతారా? అన్నది వేచి చూడాల్సిందే.

అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతోత్సవాలు



కరీంనగర్ అక్షిత బ్యూరో: భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ యొక్క పాత్ర చాలా విశిష్టమైనదని మరియు స్ఫూర్తిదాయకమైనదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వారి జయంతిని పురస్కరించుకుని నిర్వహించినటువంటి ప్రత్యేక వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత వారి నుండి స్ఫూర్తి తీసుకోవాలని మరియు అమలుపరచినటువంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను విస్తరింప చేయాలని వారు కోరారు. నేడు భారతదేశ విద్యా రంగంలో అగ్రగామిగా ఉండడానికి ప్రధాన కారణం వారేనని అదే విధంగా సాంస్కృతిక రంగంలో సైతం భారతదేశ విజయాలు సాధిస్తున్నదంటే వారి యొక్క కృషి మాత్రమేనని సగర్వంగా చెప్పవచ్చని వాళ్ళు చెప్పారు

భారతదేశంలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను నెలకొల్పి విద్యార్థులకు చేయూతనిచ్చినటువంటి గొప్ప నేత వారిని అభిమానిస్తూ ప్రతి ఒక్కరూ వారి నుండి స్ఫూర్తి తీసుకోవాలని అహింస మార్గాన్ని అనుసరించి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని దేశానికి స్వాతంత్రం అందించిన నేతల్లో వారొకరిని గుర్తు చేశారు అనేక సంస్కరణలను ప్రవేశపెట్టి భారతదేశం యొక్క కీర్తి పతాకాన్ని రెపరెపలాడించారని అభివర్ణిస్తూ వారు చేసిన సేవలు చిరాత్రాత్మకమని మరియు చరిత్ర పుటల్లో ఉండిపోతాయని వారు అభివర్ణించారు. ఏమి ఆశించకుండా దేశసేవనే పరమావధిగా భావించి భారతదేశానికి నూతన చరిత్రను లిఖింప చేసినటువంటి గొప్ప రాజనీతిజ్ఞుడు – రాజకీయ నాయకుడు – స్వాతంత్ర సమరయోధుడు వారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కె ఆర్ ఆర్‌లో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



కోదాడ అక్షిత ప్రతినిధి: భారత స్వతంత్ర సమరంలో ప్రముఖ పాత్ర పోషించి, భారతదేశ ఉన్నత విద్యా వ్యవస్థకు పునాదులు వేసిన మహోన్నతమైన అపర మేధావి, భారతరత్న అబుల్ కలాం ఆజాద్ అని, సంగీత, నాటక,సాహిత్య రంగాలు విలసిల్లి జీవం పోసుకోవడానికి కేంద్రస్థాయి అకాడమీలను ఏర్పాటు చేసిన కళాపిపాసి అబుల్ కలాం అని కె.ఆర్.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నారు రమణారెడ్డి అన్నారు. కేంద్ర మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి, భారత స్వతంత్ర సమరయోధులు, బహుభాషా కోవిదులు, జర్నలిస్టు, కవి, అద్భుత ఉపన్యాసకులు, భారతరత్న అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా కె. ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్.ఎస్. ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు నిర్వహణలో జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల సమర్పించి, నివాళులర్పించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అతి చిన్న వయసులో జర్నలిస్టుగా మారి 11 సంవత్సరాలకే పత్రికను నడిపిన అపరమేధావి అన్నారు. భారత ప్రభుత్వ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా విధులు చేపట్టి అనేక సంస్కరణలు చేపట్టారని ఆయన అన్నారు.అబుల్ కలాం ఆజాద్ ను ఆదర్శంగా తీసుకొని వారి మేధాసంపత్తిని స్వీకరించాలని, ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆర్. పిచ్చిరెడ్డి,జి. యాదగిరి,వి. బలభీమరావు,ఆర్.రమేష్,పి.రాజేష్, బి.రమేష్ బాబు, జి.వెంకన్న, ఆర్.రవి కిరణ్,కె.సతీష్,జి. నాగరాజు, ఎస్.గోపికృష్ణ,ఎస్. కె.ముస్తఫా,జె. తిరుపతయ్య,ఎస్.కె.ఆరిఫ్, జె.తిరుపతయ్య, కె.శాంతయ్య,ఎన్. జ్యోతిలక్ష్మి,ఆర్. చంద్రశేఖర్, టి.మమత,డి.ఎస్.రావులతో పాటుగా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



చౌటుప్పల్/ అక్షిత న్యూస్: చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో గల తంగడపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు నిరుపేద కుటుంబాలకు చెందిన బొడ్డు కవిత, చేపూరి సుస్మితలకు బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను,నగదు పంపిణీ చేశారు. ఒక్క కుటుంబానికి రూ"9,000 కిరాణం సరుకులతో పాటు, 5000 రూపాయల నగదును అందజేశారు. రెండు కుటుంబాల కలిపి మొత్తం సుమారు 28వేల రూపాయల విలువైన సహాయాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు అతహర్ పాష చేతుల మీదుగా బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఊదరి యాదయ్య, లయన్స్ క్లబ్ కార్యదర్శి దాచేపల్లి రాజు, లయన్స్ సభ్యులు నాంపల్లి రమేష్, కాసుల వెంకటేశం, కటికం ప్రశాంత్, సిలివేరు మంగయ్య, గోపగోని లక్ష్మణ్ గౌడ్ తో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలులో వేగం పెంచాలి

పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్



మహబూబ్ నగర్, అక్షిత న్యూస్: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ అధ్యక్షతన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాలో అమలవుతున్న గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి హామీ పథకం పురోగతి, వివిధ మౌలిక వసతుల అభివృద్ధి పనుల మంజూరు, పెండింగ్ పనులపై సమగ్రంగా సమీక్షించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ హాజరయ్యారు. డీఆర్‌డీఓ నర్సింహులు, డీపీఓ వెంకట్ రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఇంజనీరింగ్ అధికారులు



తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా జాబ్ కార్డుల స్థితిగతులు, కూలీల సమీకరణ, మేట్ల నియామకం, స్థానీకరణ, శిక్షణ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. జలసిరి పనులు, మెటీరియల్ కాంపోనెంట్ జనరేషన్‌పై సమీక్ష నిర్వహించారు.

అలాగే నూతన గ్రామ పంచాయతీ భవనాలు, గ్రామ సంఘ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాల భవనాల మంజూరు ప్రతిపాదనలతో పాటు గ్రామీణ నీటి సరఫరా మరమ్మతు పనులు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనుల మంజూరుపై చర్చించారు. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బకాయిలు, పనుల జియో ట్యాగింగ్, జల్ శక్తి అభియాన్ కార్యక్రమం అమలు, పురోగతిని కూడా సమీక్షించారు.

ఈ సందర్భంగా నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయడం, పెండింగ్ పనులను త్వరితగతిన పరిష్కరించడం, అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత పాటించడం, ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించడంపై దృష్టి సారించాలని కమిషనర్ దివ్య దేవరాజన్ సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఉపాధి అవకాశాలు పెంపొందించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె దిశానిర్దేశం చేశారు.

గ్రామీణ అభివృద్ధికి మరో ముందడుగు...

ప్రజలకు మరింత చేరువలో బ్యాంకింగ్ సేవలు!



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం మెడిపూర్ గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని బ్యాంకు శాఖను ప్రారంభించిన

నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మాన్యశ్రీ డాక్టర్ మల్లు రవి

నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల రాజేష్ రెడ్డి ఈ నూతన బ్యాంకు శాఖ ద్వారా మెడిపూర్ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ కానున్నాయి. రైతులు, మహిళలు, వ్యాపారులు, విద్యార్థులు మరియు గ్రామీణ ప్రజలకు ఆర్థిక సేవలు సులభంగా అందుబాటులోకి రానున్నాయి.

గ్రామీణ ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి, ప్రజల ఆర్థిక స్వావలంబనకు ఇలాంటి బ్యాంకింగ్ సదుపాయాలు ఎంతో దోహదపడతాయని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

గ్రామీణ ప్రగతే లక్ష్యం... ప్రజా సంక్షేమమే ధ్యేయం! ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మల్లయ్య మరియు గ్రామ పెద్దలు మండల స్థాయి నాయకులు కార్యకర్తలు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు

వచ్చే విద్యా సంవత్సరం మొదలయ్యేలోగా పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేయాలి



చిలుకూరు, నవంబర్ 11, (అక్షిత న్యూస్): కోదాడ నియోజక వర్గంలోని చిలుకూరు గుట్టలలో రూ.200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, కోదాడ లో రూ.50 కోట్లతో నిర్మిస్తున్న నవోదయ పాఠశాల నిర్మాణ పనులను బుధవారం రాష్ట్ర పౌరసరఫరాలు మరియు నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా మంత్రి చిలుకూరు గుట్టలో 200 కోట్ల రూపాయలతో 22 ఎకరాలలో నిర్మాణం చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బేస్మెంట్, కాంక్రీట్, పిల్లర్ల పనుల పురోగతి, నిర్మాణం పై సంబంధిత గుత్తందారర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల వచ్చే విద్యా సంవత్సరం మొదలయ్యేలోగా పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తి చేసి, 2027--28 విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభించుటకు సిద్ధం చేయాలని అన్నారు. తదుపరి కోదాడ లో 50 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న నవోదయ పాఠశాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిపై గుత్తందారులతో సమీక్షించారు. భవన నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి ప్రారంభించుటకు సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కే నరసింహ, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి

10,11నూతన వార్డు కమిటీలు,బూత్ కమిటీల ఏర్పాటు

మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి



చౌటుప్పల్ /అక్షిత న్యూస్: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన, డీసీసీ కమిటీ ఆదేశాల మేరకు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనలతో చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 10,11వ వార్డుల్లో నూతన వార్డు కమిటీలు, బూత్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కాసార్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా ముందుగా ఆయా వార్డులకు సంబంధించిన బూత్ కమిటీ సభ్యులను ఎంపిక చేసినట్లు తెలిపారు. 10వ వార్డు అధ్యక్షులుగా పోలోజు శ్రీనివాస చారి, 11వ వార్డు అధ్యక్షులుగా గోషిక రవి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని, అలాగే మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోషిక వినయ్, రామాలయ చైర్మన్ బొబ్బల మురళి, స్థానిక కౌన్సిలర్ దేప రమ్య రాజు, మాజీ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ బొడిగె బాలకృష్ణ, మున్సిపల్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఇప్ప వెంకటేశం, అధికార ప్రతినిధి సామకూర యాదయ్య, ఉపాధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్, వర్కాల వెంకట్ కుమార్, సయ్యద్ నయీముద్దీన్, కార్యదర్శులు గుండెబోయిన ఐలయ్య యాదవ్, దొమ్మాటి దయాకర్ రెడ్డి, బత్తుల రాజు, 10, 11వ వార్డుల నాయకులు మహమ్మద్ పాషా, చింతల మహేందర్, దాడి యశ్వంత్ రెడ్డి, గోషిక ప్రభాకర్,నర్సింహ, పాలకూర్ల సత్తమ్మ,బడుగు నర్సింహ తదితర కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికి పుచ్చుకోవాలి

కాంగ్రెస్ సిటీ మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్



ఖమ్మం /అక్షిత బ్యూరో : భారతరత్న అబ్దుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు సందర్భంగాతనికెళ్ళ మైనార్టీ స్కూల్ శాంతినగర్ ప్రభుత్వ పాఠశాలలో 325 మంది విద్యార్థులకు ఉచితంగా పెన్నులు పుస్తకాల పంపిణీ విద్యతోనే సమాజ వికాసం పేదరిక నిర్మూలన సాధ్యం భద్రాద్రి కొత్తగూడెం ఇంచార్జ్ అబ్బాస్ బేగ్

భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గారి జయంతి (జాతీయ విద్యా దినోత్సవం) ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ సిటీ మైనార్టీ అధ్యక్షులు మరియు భద్రాద్రి కొత్తగూడెం ఇంచార్జ్ అబ్బాస్ బేగ్ నేతృత్వంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తనికెళ్ళ మైనార్టీ స్కూల్ గవర్నమెంట్ శాంతినగర్ ప్రైమరీ పాఠశాలలోని సుమారు 325 మంది విద్యార్థులకు ఉచితంగా పెన్నులు నోట్ పుస్తకాలు విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ సిటీ మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులను ఉద్దేశించి అబ్బాస్ బేగ్ మాట్లాడుతూ భారతదేశ విద్యా వ్యవస్థకు బలమైన పునాదులు వేసిన మహానాయకుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్. దేశంలో ఐఐటీలు యుజిసి సాహిత్య అకాడమీ వంటి గొప్ప విద్యా పరిశోధనా సంస్థల ఏర్పాటులో ఆయన పాత్ర మరవలేనిది. విద్య అనేది కేవలం ఉద్యోగం సంపాదించడానికి మాత్రమే కాక నైతిక విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడానికి ఉపయోగపడాలని ఆయన బలంగా నమ్మారు. దేశ సమగ్రత లౌకికవాదం విద్యా వికాసానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,మైనార్టీ సెల్ ప్రతినిధులు,విద్యార్థుల తల్లిదండ్రులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులు విద్యార్థులకు అవసరమైన సామాగ్రి అందించిన అబ్బాస్ బేగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.